

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలి

## -జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది, హైదారాబాద్ నవంబర్ 10,ప్రభాతవార్త :**
శాసన సభ ఎన్నికలు 2023కు సంబంధించి ఫిర్యాదులకై కంట్రోల్ నెం 040 23238545కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి ఆన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసన సభ ఎన్నికలను సంబంధించిప ఫిర్యాదుల కొరకై జిల్లా సమీకృత జిల్లా కార్యాయాల సముదాయం, కొంగర కలాన్ నందు ఏర్పాటు చేచిన కంట్రోల్ రూమ్ నెంబర్ 040 23238545కు ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది ఆందుబాటులో ఉంటారని, రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసి పిర్యాదులను రికార్డు చేస్తూ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆమె తెలిపారు.

# సబితమ్మ నామిషన్‌లో జనమా, ప్రభంజనమా..



**మహేశ్వరం నవంబర్ 10 (ప్రభాతవార్త)**
మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం నాడు భారీగా తరలివచ్చిన జన సందోహం మధ్య ఎంతో అట్టహాసంగా తన నామినేషన్ వేశారు.శాసన సభ ఎన్నికలకు నామీషన్ వేయడానికి చివరి రోజు కావడం అందులో స్థానిక శాసన సభ్యురాలు రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి నామీషన్‌కోసం నియోజకవర్గం పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు గత రెండు రోజులగా ముందుగానే భారీ ఏర్పాట్ల కోసం సన్నహాలు చేశారు.బిజెపి కాంగ్రేస్ ఇతర రాజకీయ పార్టీలకు బిన్నంగా నామీనేషన్ల కార్యక్రమం ఉండాలనే ఉద్దేశంతో మంత్రి మూడు నాలుగు రోజులుగా ముందుగానే నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలు మున్సిపాల్టీల పరిదిలోని పార్టీల సీనియర్లతో సమావేశం కావడం జనసమీకరణ కోసం ఏర్పాట్లు, ఈ కార్యక్రమానికి వచ్చె ప్రజలకు తగిన వసతి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించారు. అందులో భాగంగానే శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు వేలాదిగా తరలిరావడంతో మహేశ్వరం నియోజకవర్గం జనసందోహంతో నిండి పోయి కిటకిటలాడింది.కార్మన్‌ఘట్ అంజనేయస్వామి ఆలయం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి భారీ నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా తరలిరావడంతో ఆమే ర్యాలీ జనమా ప్రభంజనమా గులాబిలవనమా అన్నట్లుగా మారింది.దీంతో ఎటు చూసిన జనం సబితాఇంద్రారెడ్డి జై జైలతో నినాదాలతో మారుమోగింది.ఈ ర్యాలీతో బిఆర్ఎస్ పార్టీలో సబితమ్మ ర్యాలీలో ఆట పాటలతో నృత్యాలతో అంబరాని అంటిన్న సంబారాలు. ముస్లింలా మర్ఫాతో యువకులు వృద్దులు డ్యాన్సులు చేశారు.ఒక దశలో ఈ ఉత్సవాల వేడుకల్లో మంత్రి సబితాఇంద్రారెడ్డి కుమారుడు కౌశిక్‌రెడ్డి కూడా తమ తల్లికి మద్దుతుగా డ్యాన్స్‌లో పాల్గోని యువకులను ఉత్సహా పరిచారు. యువకులు యువతులు ఊరేగింపులో కేరింతలు వేస్తు ముందుకు సాగారు.కర్మాన్‌ఘట్ నుండి బాలాపూర్ క్రాస్‌రోడ్డు శివాజిచౌక్ పహడిశరీఫ్ తుక్కుగూడ సర్కిల్, మహేశ్వరంగేట్ సిరిగిరిపురంగేట్ మీదుగా మహేశ్వరం ఎన్నికల కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. మహేశ్వరం ప్రాంతము నుంచి తనపై పోటి చేస్తున్న కాంగ్రేస్, బిజెపి అభ్యర్థులిద్దరు కూడా రియల్ఎస్టేట్ వ్యాపారులని వారు కేవలం ఎన్నికలకోసమే భరిలో నిలిచారు తప్పా ఈ ప్రాంతానికి ఏలాంటి అభివృద్ధి చేసిన వ్యక్తులు కాదని ఆమే ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరు కూడా స్వాలాభం కోసమే రంగంలో ఉంటున్నారని ఆమే పేర్కోన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే మోసాగాళ్లు వస్తారని పైగా కరెంటు కూడా అందుబాటులో ఉండదని,నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో పేద ప్రజలకు రైతులకు 24 గంటల కరెంటు అందుబాటులో ఉంటుందని ఆమే వివరించారు.తన కుటుంబం గత 15 సంవత్సరాలుగా ప్రజల మద్యనే ఉంటునే ప్రజలకు సేవ చేస్తున్నానని, ఇక ముందు కూడా ప్రజల సంక్షేమం కోసమే తన జీవితం అంకింతము చేస్తానని సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.ఒక ఆడబిడ్డగా ముచ్చటగా మూడవ సారి దీవి ంచి భారీ మేజార్టీతో తనను గెలిపించి శాసన సభకు పంపాలని ఆమే ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు తీగల క్రిష్టారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితాహరినాద్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలక మర్రి నర్సింహ్మా, మీర్‌పేట్ మేయర్ దుర్గాదీప్‌లాలచౌవాన్,మహేశ్వరం ఎంపిపి ఆర్ సునితాఅంధ్యనాయక్, పార్టీ అధ్యక్షుడు అంగోత్‌రాజ్‌నాయక్, నియోజకవర్గ బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు వి మల్లేశ్‌యాదవ్, పి సుదాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి,నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సబావత్ లచ్చిరాంనాయక్, మాజీ మార్కేట్ కమిటి అద్యక్షుడు పి అంబయ్యయాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య, కర్ణాటి మనోహర్, ఎన్ సుదీర్‌గౌడ్, ఎం నవీన్, కె చంద్రయ్య ముదిరాజ్, మీనాజ్‌పటేల్,ఎంఎ సమీర్,ఎస్ ఆనందము, దేవుల నాయక్ సీతారంనాయక్,ఈశ్వర్‌నాయక్,యాదగిరిగౌడ్, ఎంరాజునాయక్, మోతిలాల్‌నాయక్,రామేశ్,బి నర్సింహ్మా యాదవ్, వీరానాయక్, కర్ణాకర్‌రెడ్డి,కందుకూర్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయందర్, జల్లెల లక్ష్మయ్య,అంగోత్ గోపాల్,రవి నాయక్ పాల్గొన్నారు.

-కిలోమీటర్ల పొడవున అడుగడుగున గులాబిలతో స్వాగతం
-కర్మాన్‌ఘట్ నుంచి సబితమ్మ ర్యాలీ
-వేలాదిగా తరలివచ్చిన నాయకులు,కార్యకర్తలు
-కేరింతలు నృత్యాలతో సాగిన ఊరేగింపు, బైక్‌ల ర్యాలీ



# మేడ్చల్ బిజెపిలో ఉత్కంఠ

-టికెట్ కేటాయింపు మొదటి విక్రంరెడ్డి పేరు వినపడగా
-చివరి లిస్టులో ఘట్‌కేసర్ ఎంపిపీ పేరు ఖరారు
-తీవ్ర నిరాశకు గురైన విక్రంరెడ్డి -రాజీనామా చేస్తున్నట్లు ఉహగానాల ప్రచారం?
-పార్టీ పెద్దల సంప్రదింపులు -నామినేషన్ వేసి సైలెంటైన విక్రంరెడ్డి

**మేడ్చల్, నవంబర్ 10, ప్రభాతవార్త :** బీజేపీ అదిష్టానం ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డికి ముందుగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ కరారైనట్లు తెలిపి అనంతరం నికారించిన విషయంలో విక్రంరెడ్డి అలకలోకి వెళ్లగా మేడ్చల్ బీజేపీలో తీవ్ర ఆందోలనతో శుక్రవారం ఉత్కంట పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీజేపీ అదిష్టానం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు రాష్ట్ర వ్యాప్తంగా టికెట్ల కేటాయింపు లిస్టును ప్రకటించినప్పటికినీ నామినేషన్ల పర్యం ముగింపు రోజు వరకు కూడ మేడ్చల్ టికెట్‌ను ఎవరికి ప్రకటించని విషయం తెలిసిందే. కాగా కొంపల్లికి చెందిన పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు మోహన్‌రెడ్డికి ఇప్పటి వరకు మూడు పర్యాయాలు పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన ఆయనకు ఒక్కసారి కూడ డిపాజిట్ దక్కకపోవడం శోచనీయం. టికెట్ విషయంలో ఈసారి ఆయనకు కాకుండ మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఢీ కొనె అభ్యర్థి కోసం మరొక్కరికి కేటాయించాలనె ఉద్దేశ్యంతో చివరి వరకు వేచి ఉన్న సంఘతి తెలిసిందే, కాగా మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన విక్రంరెడ్డి ప్రస్తుతం మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న విషయం కూడ విదితమే. ఈ క్రమంలో మేడ్చల్ పరిధిలోనె బీజేపీలో కీలకపాత్ర పోషిస్తున్న ఈటల రాజేందర్ సతీమని జమునతో పాటు పలువురికి మేడ్చల్ ఎమ్మెల్యే పార్టీ టికెట్‌ను కేటాయిస్తున్నట్లు ఉహగానాలు వినిపించాయి, కాని ఆర్థికంగా వెనుకబడి ఉన్న విక్రంరెడ్డికి టికెట్ కేలాయించాలా వద్దా అనే మీమాంసలో ఉన్న అధిష్టానం చివరి నిమిషం వరకు వేచి చూసే దోరని కొసాగించింది. కాగా గురువారం రాత్రి విక్రంరెడ్డికి టికెట్ కేటాయించినట్లు ప్రచారం జరుగగా గత కొంతకాలం క్రితం పార్టీలో చేరిన ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డికి కేటాయించినట్లు శుక్రవారం ఉదయం చివరి జాబితాలో పేరు వచ్చింది. దీంతో తీవ్ర నిరాశకు గురైన విక్రంరెడ్డి తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పకనే చెప్పారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఇతర పార్టీ నేతలు ఆయనను తమ పార్టీలలోకి అహ్వానించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా స్థానిక మాజీ జడ్పిటిసి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేరుగా విక్రంరెడ్డిని ఫోన్‌లో సంప్రదించి ఆయన అత్యంత అనునాయులను విక్రంరెడ్డి వద్దకు పంపారు. దీంతో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటితో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ శ్రేణుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం బీజేపీ అధిష్టాన పిలుపుతో పాటు కేంద్ర నాయకులు కూడ ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. ఈ క్రమంలో మౌనం వహించిన ఆయన ఎట్టకేలకు నామినేషను మాత్రం దాఖలు చేశారు. కాగ బీజేపీ అధిష్టానం తిరిగి తనకు అవకాశం కల్పిస్తే పార్టీ తరపున పోటీ చేస్తానని, లేదా ఇండిపెండెంట్ అభ్యర్థిగానైనా బరిలో ఉంటానని తన సన్నిహితులతో పేర్కొన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏ విషయమైనా తన సన్నిహితులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని విషయం వెళ్లిడిస్తున్నట్టు తెలిసింది.

## మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు



మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి కీసర ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 10, ప్రభాతవార్త**
మేడ్చల్ బిజెపి అభ్యర్థిగ ఏనుగు సుదర్శన్‌రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లాలోని కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ఆర్డీఓ రాజేశ్‌కుమార్‌కు మేడ్చల్ బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను అందజేశారు. దీనిలో బిజెపి నాయకులు, పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి విచ్చేసి ఆ తరువాత నామినేషన్ వేశారు. శుక్రవారం ఉదయం బిజెపి అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేరు ఖరారు కావటంతో ఆయన చివరి రోజున నామినేషన్ దాఖలు చేయటం జరిగింది. ఇదీ ఇలా ఉండగ మేడ్చల్ బిజెపి టికెట్ ఆశించిన ఖంగుతిన్న రెబల్‌గా మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి కూడ తన నామినేషన్‌ను దాఖలు చేయటం జరిగింది.

# ముగిసిన నామినేషన్‌ల ఘట్టం

## -కొడంగల్‌లో 16 మంది నామినేషన్‌ల దాఖలు

**కొడంగల్,నవంబర్ 10ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్‌ల ఘట్టం ముగిసింది. ఈనెల 3వ తేదిన అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నేటి వరకు కొడంగల్ అసెంబ్లీ-72 స్దానానికి 16 మంది నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.కాంగ్రేస్ పార్టీ ఎనుముల రేవంత్‌రెడ్డి,బీఆర్ఎస్ అభ్యర్దిగా పట్నం నరేందర్‌రెడ్డి,బీజేపీ అభ్యర్దిగా బంటు రమేష్,బీఎస్పీ నుంచి కుర్వ నర్మదకిష్టప్ప,ధర్మసమాజ్‌పార్టీ నుంచి క్రిష్ణనాయక్,అమ్‌ఆద్మీ పార్టీ నుంచి కాకులారం శ్రీనివాస్,బహుజన్ ముక్తి పార్టీ నుంచి రాథోడ్ సూర్యానాయక్,తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి రాముకోట్రికె, యుగతులసి వెంకట్‌నాయక్,స్వతంత్ర అభ్యర్దులుగా వెంకట్రాములు,ప్రభాకర్,ప్యాట నరేందర్‌రెడ్డి,గొట్టిముక్కుల అంజిలయ్య,కూర వెంకటయ్య,పుర్ర బాలకిషోర్, ఎం.మధుసుదన్‌రెడ్డిలు నామినేషన్‌లు దాఖలు చేశారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఉత్పల్ కుమార్ నస్కర్, అజిత్‌సింగ్‌లు నియామకం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ నవంబర్ 10ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2006 బ్యాచ్‌కు చెందిన ఉత్పల్ కుమార్ నస్కర్, ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2011 బ్యాచ్‌కు చెందిన అజిత్‌సింగ్ యాదవ్‌లను భారత ఎన్నికల కమిషన్, రంగారెడ్డి జిల్లాకు పోలీస్ పరిశీలకులుగా నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 48 ఇబ్రహీంపట్నం, 49 ఎల్బీనగర్, 50 మహేశ్వరం, 51 రాజేందర్‌నగర్ నియోజకవర్గాలకు ఉత్పల్‌కుమార్ నస్కర్, 52 శేరిలింగంపల్లి, 53 చేవెళ్ల, 83 కల్వకుర్తి, 84 షాద్‌నగర్ నియోజకవర్గాలకు అజిత్‌సింగ్ యాదవ్‌ను నియమితులైయ్యారన్నారు. శుక్రవారం జిల్లాకు చేరుకున్న పోలీస్ పరిశీలకులు ఉత్పల్‌నస్కర్, అజిత్‌సింగ్ యాదవ్‌లకు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ భారతి హోలికేరి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ విభాగం వారు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఐదు నియోజకవర్గాల ఫైనల్ ఓటర్ల సంఖ్య వెల్లడి

### -మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 10, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఫైనల్‌గా ఓటర్ల సంఖ్యను మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగ 28,19,067మంది ఓటర్లకు సంఖ్యకు ఫైనల్ జాబితా చేరిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో పురుషులు 3,28,222 మంది ఓటర్లు, మహిళలు 3,09,568మంది ఓటర్లు, టిజిలు 48మంది ఉన్నట్లు మొత్తం 6,37,838మంది ఓటర్లు ఫైనల్‌గా ఉన్నట్లు తెలిపారు. మల్కాజ్‌గిరిలో పురుషులు 2,46,731మంది ఓటర్లు, మహిళలు 2,42,242మంది ఓటర్లు, టిజిలు 11మంది ఉన్నట్లు మొత్తం 4,88,984మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో పురుషులు 3,66,660మంది ఓటర్లు, మహిళలు 3,32,223మంది ఓటర్లు, టిజిలు 159మంది ఉన్నట్లు మొత్తం 6,99,042మంది ఓటర్లు తెలిపారు. కూకట్‌పల్లిలో పురుషులు 2,42,800మంది ఓటర్లు, మహిళలు 2,20,884మంది ఓటర్లు, టిజిలు 123మంది ఉన్నట్లు, మొత్తం 4,63,807మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఉప్పల్‌లో పురుషులు 2,75,216మంది ఓటర్లు, మహిళలు 2,54,140మంది ఓటర్లు, టిజిలు 40మంది ఉన్నట్లు మొత్తం 5,29,396మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగ పురుషులు 14,59,629మంది ఓటర్లు, మహిళలు 13,59,057మంది ఓటర్లు, టిజిలు 381మంది ఉన్నట్లు మొత్తం 28లక్షల19వేల067మంది ఫైనల్‌గ జాబితా ప్రకారంగ ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగ ఐదు నియోజకవర్గాల్లోనూ కొత్త ఓటర్ల నమోదుతో ఓటర్ల సంఖ్య పెరిగిందని చెప్పవచ్చు.

## బిజెపి అభ్యర్థి ఖరారు విషయంలో అధిష్టానం పునరాలోచించాలి

### -జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి



కీసర ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేసిన తరువాత విలేకరులతో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 10, ప్రభాతవార్త**
మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఖరారు విషయంలో బిజెపి అధిష్టానం పునరాలోచించాలని, పార్టీ నాయకులు అభిప్రాయాల మేరకు బిజెపి అభ్యర్థిని ప్రకటించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఆయన బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయటం జరిగిందని, టికెట్ ముందుగ తనకు ఇస్తున్నట్లు చెప్పి తీరా శుక్రవారం ఉదయం ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేరు ప్రకటించటం జరిగిందని ఈ విషయంలో పార్టీ పునరాలోచించాలని కోరటం జరుగుతుందని బిఫారం వస్తుందన్న నమ్మకంతో తాను బిజెపి నుంచి నామినేషన్‌ను వేయటం జరిగిందని అన్నారు. పార్టీ కోసం అనేక సంవత్సరాలుగ పనిచేస్తున్నట్లు, పలువురు కూడ టికెట్ ఇవ్వాలని కోరటం జరిగిందని పార్టీ నాయకులు స్పందించాల్సిన అవసరం ఉందని,జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల, మున్సిపాల్టీల బిజెపి అధ్యక్షులు, పదాధికారులతో సమావేశమై తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. పార్టీ అధిష్టానం స్పందిస్తే తాను నిర్ణయం తీసుకుంటానని పి.విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు,శ్రేణులు ఇంటికి రావటం జరి గిందని, అదే విధంగ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కూడ పార్టీలో చేరాలని కోరటం జరిగిందని,తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని బిజెపి అధిష్టానం స్పందించిన తరువాత పార్టీ నాయకుల నిర్ణయం మేర కు ముందుకు వెళతానని, పార్టీ బిజెపి టికెట్ విషయంలో పునరాలోచిం చాలని కోరటం జరుగుతుందని బిఫారం ఇచ్చేది ఒకరికేనని, ఏళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న వారికి ఇవ్వకుండ, ఏడాది క్రితమే పార్టీలోకి వచ్చిన వారికి టికెట్ ఇవ్వటం పట్ల పార్టీని ఈ విషయంలో ప్రశ్నించటం జరుగు తుందని, తాను బిజెపి నుంచి ప్రస్తుతం నామినేషన్ వేశానని పి.విక్రమ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడమ ఖాయం : మంత్రి మల్లారెడ్డి



**ఘట్‌కేసర్ నవంబరు10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడమ ఖాయమని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మేడ్చల్ అభివృద్ధి సాధించి జరగాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని అన్నారు.ప్రతిపక్షాలు చెప్పే మాటలను ప్రజలను నమ్మడం లేదని మేడ్చల్ మరోసారి విజయం సాధించి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అంతకుముందు ఎదులాబాద్ శ్రీ గోదా సామెత రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించారు.అనంతరం గ్రామంలోని ఏకలవ్య,ఎరుకల సంఘం సభ్యులు దాదాపు 100మంది బిఆర్ఎస్‌లో చేరారు.

# బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ షాక్ ..!

## - కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖులు

**తాండూరు, నవంబరు 10, ప్రభాతవార్త :**
తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ భారీ షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, జెడ్పిటీసీలు, డైరెక్టర్లు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు కొనసాగాయి. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎస్‌విఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు ఎంపీపీ అనితాగౌడ్, బషీరాబాద్ ఎంపీపీ కరుణ, జెడ్పిటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్, ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ సంగెం రవీందర్‌గౌడ్, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బషీరాబాద్ పీఏసీఎస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, కోర్విచెడ్ సర్పంచ్ శోభారాణి, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రవీణ్‌గౌడ్, భీసింగ్ రాథోడ్, మాజీ కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లతో పాటు సుమారు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతుందని అన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖులు

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తాండూరులో కూడా కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందన్నారు. తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా మనోహర్‌రెడ్డిని గెలుపు ఖాయమని రామ్మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పట్లోళ్ల నర్సింలు, బాల్‌రెడ్డి, అబ్దుల్ రావూఫ్, మసూద్, నియోజకవర్గంలోని వివిద మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను తరిమికోట్టాలి

-భారీ మెజార్టీతో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగురెస్తాం
-అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం అభివృద్ధా?
-రాష్ట్రంలో కుస్తీ.. దేశంలో దోస్తీ..బిజెపి బిఆర్ఎస్ తీరు
-చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ వెల్లడి



నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వస్తున్న చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామోన భంభరత్.ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, నవంబర్ 10, ప్రభాతవార్త**
అమాయక ప్రజలను పట్టి పిడిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను తరిమికోట్టాలని, అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం అభివృద్ధా అంటూ చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ ప్రశ్నించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ నామినేషన్ ప్రదర్శన నిర్వహించారు.పెద్ద ఎత్తున జనం తరలి వచ్చి చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ మద్దతు పలికారు.చేవెళ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహలకు పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రేస్ జైత్ర యాత్రలో పలు గ్రామాల్లోని ప్రజలు భారీగా తరలివచ్చారు. షాబాద్ చౌరస్తా నుండి చేవెళ్ళ అర్డిఓ కార్యాలయం వరకు వెయిలాది మందితో ర్యాలీగా వెళ్ళి చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పామోన భీంభరత్ మాట్లాడుతూ తోమ్మిదిన్నర సంవత్సాలు కాలే యాదయ్య అధికారంలో ఉండి అమాయకులపై కెసులు పెట్టడం తప్పా ఎం చేయలేదన్నారు.ప్రజలను పట్టిపిడించుకున్న తిన్న బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యను ఇంటికి సాగనంపాలన్నారు. గ్రామాలకు వస్తున్న అయనను తరిమి తరిమి కోట్టాలన్నారు. నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం సపాదన కోసమే అధికారంను ఉపయోగించుకున్నాడన్నారు.చేవెళ్ల గడ్డపై కాలే యాదయ్యను ఓడిస్తేనే చేవెళ్ల ప్రాంతంకు విముక్తి లబిస్తుందన్నారు.రానున్న ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రేస్ జెండాను ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలోనే నియోజకవర్గంను అదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం ఊసరవెల్లిలా పార్టీలు మార్చుతున్నారని, ఎన్నికల ముందు పార్టీలు మారడం ఎన్నికల తరువాత మళ్లీ పారిపొవడం అయనకే చెల్లిందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాద్యక్షుడు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల మహిళ అద్యక్షురాలు దేవర సమతారెడ్డి,ప్రధాన కార్యదర్శి గోనే సరితాప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మండల ఓబిసి సెల్ అద్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్, మండల ఎపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్,షాబాద్ దర్శన్ తదితరులు పాల్గోన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంకు వెలాదిగా తరలి వచ్చిన జనం

## ఇండిపెండెంట్‌గా అనిల్‌కుమార్ నామినేషన్ దాఖలు



అనంతారంకు చెందిన అనిల్‌కుమార్ నామినేషన్ వేసిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన శంకులా అనిల్‌కుమార్ మేడ్చల్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్‌ను దాఖలు చేశారు. శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గంలోని కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఆయన నామినేషన్‌ను వేశారు. పూజారిగ వృత్తిపరంగ నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్న దృక్పథంతో మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు శంకులా అనిల్‌కుమార్ తెలిపారు.

## పలు గ్రామాల్లో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**కడ్తాల్,నవంబరు 10 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఎక్వ్వాయిపల్లి, ముద్విన్, చరికొండ, పల్లె చెలుకతండా గ్రామంలో శుక్రవారం సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎస్సై హరిశంకర్‌గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సాయుధ దళం పోలీసులు పాల్గొన్నారు.

## 24 అభ్యర్థులు...25 నామినేషన్లు

### - మొత్తం 39 అభ్యర్థులు..58 నామినేషన్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి దండెం రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక ఉపసంహరణ మాత్రమే మిగిలి ఉంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శుక్రవారం 24 మంది అభ్యర్థులు...25 నామినేషన్లు వేశారు.దీంతో మొత్తం 39 మంది అభ్యర్థులు...59 నామినేషన్లు దాఖలయ్యాయి.సిపిఎం అభ్యర్థులు పి.యాదయ్య, బిఎస్పి అభ్యర్థి జి.మల్లేష్, ఇండియా ప్రజాబంధు పార్టీ సయ్యాద్ సిద్దిక్యూల్ల హుసెని, బిఎస్పి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, ఎడిఆర్పి అభ్యర్థి కందాల కిషన్‌రెడ్డి, తెలంగాణ జాగీర్ పార్టీ ప్రతాప్‌సింహ రాయుడు, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ గోసుకొండ ప్రద్వీరాజ్, జనశంకారావం పార్టీ ఆంబోత్ ప్రవి, గణ సురక్ష పార్టీ అభ్యర్థి కంబాలపల్లి రవీంద్ర ప్రసాద్, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి సిహెచ్ కళావతి, ప్రజా వెలుగు అభ్యర్థి బచ్చుగళ్ల సైదులు, టిసిపిఐ కొంత్తం మాధవరెడ్డి తమ నామినేషన్లు దాఖలు చేశారు.కాగ స్వతంత్ర్య అభ్యర్థులు చిక్కుడు గుండాలు, సోలీపూరం వెంకటరామిరెడ్డి, మిర్జాపూర్ రవి, రమావత్ పద్మ, జయంత్ ప్రసాద్ నాయుడు, సభావట్ దేవ్‌రాం,బోడ సామెల్, నోముల కార్తీక్ కుమార్,దండెం రాంరెడ్డి, డబ్బికర్ శ్రీనివాస్, కె.రవీందర్ రెడ్డి, సిహెచ్.వీరేష్ తమ నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డికి అందజేశారు.

### మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

**-ఎంఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాదిగ**

**తలకొండపల్లి నవంబరు10,ప్రభాతవార్త :**

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దే స్పర్జన్ రాజు అన్నారు.గత 30 సంవత్సరాల నుండా వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న కృషి మరువలేనిదని ఎన్నో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల ఓట్లతో గట్టెక్కిన తర్వాత వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్ బిల్లు పెట్టెందుకు నిరాకరించి మాదిగలను ఎన్నో ప్రభుత్వాలు మోసం చేశాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రం లో అధికారం వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.మందకృష్ణ మాదిగ మహా విశ్వరూప పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వ బిజెపి ఒత్తిడి తేచ్చారని వారు ఇచ్చి హామిని నెరవేర్చే సమయం వచ్చిందని అన్నారు.హైదరాబాద్‌లో చేపట్టిన పేరేడ్ గ్రౌండ్‌లో మందకృష్ణ మాదిగ చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్, నవంబర్ 10. ప్రభాతవార్త ః**

జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన మెట్టు రంగారెడ్డి (57) బోరు మోటార్ మెకానిక్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా గత కొంత కాలంగా తీవ్ర మానసిక వేదనకు గురౌతున్న ఆయన గురువారం సాయంత్రం సమయంలో చెతులకు తాడు కట్టుకుని స్థానిక అప్పలయ్య చెరువులో దూకాడు. విషయం కనుగొన్న స్థానికులు అతని కోసం వెతకగా రాత్రి చెరువులో శవమై లభ్యమయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి మల్లారెడ్డి రంగారెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి శుక్రవారం గ్రామాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సోదరుడు, బీఆర్‌ఎస్ నేత గోపాల్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.



కుటుంబ సభ్యులను ఓదార్చిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్



బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలే యాదయ్య తరుపున మర్పల్లి క్రిష్టారెడ్డి

# చేవెళ్ల అసెంబ్లీకి 13 మంది అభ్యర్థులు నామినేషన్

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్

**చేవెళ్ల, నవంబర్ 10, ప్రభాతవార్త**

చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేసేందుకు 13 మంది అభ్యర్దులు తమ నామినేషన్‌లను వేశారని చేవెళ్ల ఆసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్ తెలిపారు.శుక్రవారం నామినేషన్‌లను చివరి రోజును అభ్యర్దులు తమ నామినేషన్‌లను వివిధ సెట్టు దాఖలు చేశారు. మహరాజ్ ధర్మ సమాజ్ అభ్యర్ధి ముప్పిడి స్టాలిన్ రవీంద్ర మహరాజ్,ఇండియా ప్రజాబండ్ పార్టీ అభ్యర్థి మేకల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన బీంభరత్, యుగ తులసి పార్టీ మద్దెల నర్సింలు, అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రీఫామ్స్ పార్టీ బేగరి రాఘవేందర్, స్వతంత్ర అభ్యర్థి కాలే శ్రీకాంత్, బహుజన సమాజ్ పార్టీ రాజు, బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య, బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం, స్వతంత్ర అభ్యర్థి బైండ్ల నర్సింలు, స్వతంత్ర అభ్యర్థి కొత్త రవీందర్, స్వతంత్ర అభ్యర్థి తుడుము పాండు, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన అమృతలు నామినేషన్‌లను దాఖలు చేశారని తెలిపారు.ఈ నెల 13న నామినేషన్‌లను పరిశీలన చేస్తామని, ఈ నెల 15న నామినేషన్‌ల ఉప సంహరణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.ఎన్నికల్లో పోటి చేసేందుకు నామినేషన్‌లను వేసేందుకు చివరి రోజు ముగిసిందన్నారు.

# షాద్‌నగర్ అసెంబ్లీకి చివరి రోజు 27 నామినేషన్లు

**- మొత్తం 24మంది అభ్యర్థులు, 48 నామినేషన్లు**

**- ముగింపు రోజు జోరుగా సాగిన నామినేషన్ల ప్రక్రియ**



ఎమ్మెల్యే అభ్యర్థుల తరుపున నామినేషన్లు వేస్తున్న ఆయా పార్టీల నాయకులు

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 3 నుంచి 10వ తేది వరకు నిర్వహించిన నామినేషన్ల ప్రక్రియల్లో షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొత్తం 48 నామినేషన్లు వేశారు. అధికార, ప్రతిపక్షాల పార్టీలతో పాటు, స్వతంత్ర్య అభ్యర్థులు సహితం నామినేషన్లు దాఖలు చేశారు. మొదటగా ఈ నెల 7న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన నామినేషన్ వేయడంతో షాద్‌నగర్‌లో నామినేషన్లు ప్రారంభం అయ్యాయి అక్కడి నుంచి చివరి మూడు రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, డీఎస్పీ, తదితర పార్టీల నాయకులు తమ తమ నామినేషన్లు వేయడం జరిగిందని ఎన్నికల అధికారి మీడియాకు విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం 3 గంటల వరకు సాగిన నామినేషన్లలో మొత్తంగా 24 మంది అభ్యర్థులు 48 నామినేషన్లు వేశారని వివరించారు. ఇందులో అధికార పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తరుపున చివరి రోజు 3 జతల నామినేషన్లు ఆపార్టీ నాయకులు, ఎమ్మెల్యే తనయకులు అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.శంకరయ్య ఈనెల 8వతేదిన 2 సెట్ల నామినేషన్లు వేయడగా చివరి రోజు ఆ పార్టీ నాయకులు మరో రెండు సెట్ల నామినేషన్లు వేశారు. అదేవిధంగా బీజేపీ పార్టీ అభ్యర్థి అందెబాబయ్య సహితం ఈ నెల 8న 2 నామినేషన్లు వేయగా 9వ తేదిన మరో రెండు నామినేషన్లు వేశారు. ఇతర పార్టీల నాయకులు, స్వతంత్ర్య అభ్యర్థులు సహితం కొంత మంది రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

ఈనెల 13వ తేది వరకు పరిశీలన చేసిన తరువాత 15వ తేది వరకు ఉపసంహారణ ఉంటుందని అనంతరం తుది జాబితను విడుదల చేయడం జరుగుతుందని వారు మీడియాకు వివరించారు.

## అలియాబాద్‌లో జడ్పీటిసి అనితలాలయ్య ప్రచారం



అలియాబాద్‌లో బిఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరుతున్న మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,సర్పంచు గుర్క కుమార్‌యాదవ్,నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామంలో మేడ్చల్ బిఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డిని కోరుతూ శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పార్టీ నాయకులు శ్రీనివాస్, కుమార్, శ్రీనివాస్, ఎం.లాలయ్య, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా నాటుసారా చేస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సిఐ



నాటుసారాను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కడ్తాల్,నవంబరు 10 ప్రభాతవార్త :** ఎక్కడైనా అక్రమంగా నాటుసారా, మద్యం, గంజాయి, మత్తు పదార్థాలు, స్పటికలాంటి మత్తు పదార్థాలను నిల్వ చేసినట్లు, క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు ఎక్సైజ్ సిఐ బద్యానాథ్ చౌహాన్ అన్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కడ్తాల్ మండలం పరిధిలోని రేఖ్యా తండాలో ఆమన్‌గల్ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నాటుసారా అమ్ముతున్నట్లు మంగ్లీ, సాల, చౌలీ, మహిళల వద్దనుంచి 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# నియంతృత్వ పాలనకు, ప్రజాస్వామ్యానికి మధ్య యుద్ధం

**-కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి**

**-మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్, నవంబర్ 10. ప్రభాతవార్త ః**

నియంతృత్వ పాలనకు ప్రజల చమరగీతం పాడి, పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. గడగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా స్వామ్యానికి నియంతృత్వ పాలనకు మద్య యుద్ధం జరుగుతున్నదని అన్నారు. పన్నెండు వందల మంది ఆత్మబలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ప్రజల బాగోగులు, ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఉద్యోగుల జీతాలు సమయానికి ఇవ్వలేని స్థితికి చేరుకుందన్నారు. పంచాయతీలో పని చేసే సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్తితి లేదని ఆరోపించారు. మేడ్చల్ నియోజకవర్గాన్ని అటు సీఎం కేసీఆర్, ఇటు మేడ్చల్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డిలు గాలికి వదిలేశారని, ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నాడు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసాలు, అవినీతికి పాల్పడిందని, మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో కబ్జాలు చేశారే తప్ప అభివృద్ధి చేయలేదని అన్నారు. ఊర్లల్లో ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం అందియ్యలేదని, పాఠశాలల నిర్వహన అద్వాన్న స్థితిలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మంత్రిగా ఉన్న మల్లారెడ్డి మేడ్చల్‌కు చేసిందేమైనా ఉందా అన్ని ప్రశ్నించారు. డీగ్రీ కళాశాల లేదు, ఆస్పత్రి పరిస్థితులు అంతంతేగా ఉన్నాయాని, కోర్టుల పరిస్థితి అద్వాన్నంగా ఉన్నాయని ఆరోపించాడు.ఆరు గ్యారంటీలతో తిరుగుతూ ప్రజలను ఓటు అడుగుతున్నామని, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వంట గ్యాస్‌ను రూ.500లకే అందిస్తుందని, మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద రూ 2500ల అందజేతతో పాటు పించన్‌ను అందించి ఆదుకుంటుందని తెలిపారు. దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన సీఎం కేసీఆర్ కనీసం పేదలకు డబుల్‌బెడ్ రూం ఇవ్వక మోసం చేశారని ఆరోపించారు. కండ్లకోయలో ఐటీ పార్కు వస్తుందని చెబుతున్న మంత్రి మల్లారెడ్డి అది ఎందుకు నిర్మాణం జరుగలేదో చెప్పాలని డిమాండ్ చేశాడు. పేదలను పట్టించుకోని మంత్రి మల్లారెడ్డి ఎన్నికల్లో పోటీ చేయకుండా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను పట్టించుకోని వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీ కుమార్, నాయకులు ఆరీఫ్, చాపరాజు, రాహుల్ తదితరులు పేర్కొన్నారు.



మేడ్చల్ మండలంలో ప్రచారం నిర్వయిస్తున్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

**-తల్లి కొడుకులకు తీవ్రగాయాలు**

**బొంరాస్‌పేట్,నవంబర్10,ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామం జాతీయ రహదారి 163పై రెండు ద్విచక్ర వాహనాలు ఢీ తల్లి కొడుకులకు తీవ్రగాయాలు కావడం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల్ మండలం లగచర్ల గ్రామానికి చెందిన బ్యాగరి అమృతమ్మ తన కుమారుడు రవి కలిసి కొడంగల్ నుండి స్వగ్రామం లగచర్లకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్ళుతున్న సమయంలో రేగడిమైలారం గ్రామం దగ్గర లగచర్ల,బాపన్‌చెరువుతాండకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వారు తెలిపారు.ప్రమాదం జరిగిన స్థలం నుండి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రజల దీవెనలతో విజయం సాధిస్తాం

**-నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి**

**శివ్వంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజల దీవెనలతో సిఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని గెలిచిన వెంటనే రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మార్చాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. తనకు మద్దతు ప్రకటిస్తూ తరలి వచ్చిన వేలాది మంది ప్రజానికానికి ఆమె ధన్య వాదాలు తెలిపారు. ఆమె వెంట రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూ ర్, వెల్దుర్తి జెడ్పీటీసీ సభ్యులు రమేష్‌గౌడ్, నాయకులు యాదాగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, వాకిటి హనుమంతరెడ్డి, వాకిటి మహిపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

### సునీతారెడ్డికి మద్దతుగా మహేష్‌గుప్త ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**శివ్వంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ అభ్యర్థిగా సునీతాలక్ష్మారెడ్డి శుక్రవారం నామినేషన్ వేస్తున్న నేపథ్యం లో జెడ్పీటీసీ, యువనేత పబ్బా మహేష్‌గుప్త ఆధ్వర్యంలో వేలాది మంది శివ్వంపేట నుంచి నర్సాపూర్ వరకు భారీ ఎత్తున తరలివెళ్లారు. రెండు రోజుల నుండే మహేష్‌గుప్త నాయకత్వంలో పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ సమక్షంలో పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలి వెళ్లడం జరిగింది. మహేష్‌గుప్త వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమాకాంత్‌రెడ్డి, శివ్వంపేట సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్.పద్మవెంకటేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

**-సిఎం కెసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి**

**-మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 10ప్రభాతవార్త:**

రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సీఎం కేసిఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 80 మంది నాయకులు గ్రామ సర్పంచ్ కంది అరుణ రమేష్, ఉపసర్పంచ్ బురమోని నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాలాపూర్ మండలం వారందరికి మంత్రి గులాబీ కండువాలను కప్పి సానుకూలంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసిఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న పనులను చూసి ఇతర పార్టీల నుండి రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. సీఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజలు సంక్షేమ రాజ్యాన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆమె అన్నారు.ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులు దొరకక నేటికి అయోమయంలో ఉన్నారని వివరించారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. కరోనలాంటి కష్ట కాలంలో కానరాని నాయకులు నేడు ఎన్నికలు రాగానే గ్రామాలలో వాలిపోతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ప్రజలు ప్రతిపక్ష పార్టీల మాటలను విని మోసపోవద్దని సూచించారు.ప్రజలు ప్రతి పక్షపార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని ద్వజమెత్తారు. మరోసారి మహేశ్వరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అవకాశం కలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. అదేవిధంగా జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు కృష్ణరెడ్డి, మాజీ ఎంపిటిసి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్..పార్టీ శ్రేణుల్లో జోష్..ఏకమైన కాంగ్రెస్ కీలక నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

**నవంబరు 10, ప్రభాతవార్త**



మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతున్న దృశ్యం

మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు ఊపందుకుంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరుగుతోంది. బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ మాటలతో భాణం గురి పెడుతోంది. శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గంలో ప్రచారాన్ని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ నిర్వహించారు. పార్టీ నాయకులంతా పాల్గొని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సారి మేడ్చల్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటానికి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులందరు ఏకమై ఐక్యతారాగం వినిపిస్తూ రంగంలోకి దిగారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ గెలుపు కోసం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు పలువురు నాయకులు కాంగ్రెస్ గెలుపు కోసం కంకణం కట్టుకుని కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు, ఆయన వేసిన నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగ తరలి వచ్చిన సంగతి తెలిసిందే. నామినేషన్ రోజున కీసరలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో ర్యాలీగ విచ్చేయటం జరిగిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ముఖ్య నాయకులంత ఛాలంజ్‌గ తీసుకుని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పనిచేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మేడ్చల్ కాంగ్రెస్‌కు అడ్డ అని, ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ విజయం తధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల, మేడ్చల్ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి పట్ల విసుగుచెందుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలు విమర్శించారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌కు సిపిఐ పార్టీ ఆదేశాలతో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పార్టీ మద్దతు తెలిపి ఆయనతో పాటు పలువురు సిపిఐ నాయకులు కూడ పాల్గొనటం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత ఊపందుకుంటూ ఉండటంతో ఈ విషయం చర్చనీయాంశంగ మారింది. మేడ్చల్ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తామని కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగ పనిచేస్తున్నామని, ప్రజలు కూడ ఆదరిస్తున్నారని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

## పూజల్లో పాల్గొన్న గులాభీ నేతలు

**నందిగామ నవంబరు10,ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపిటిసి దార సిరివేణి సురేష్ దంపతుల నూతన గృహప్రవేశ పూజల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.హాజరైన వారిలో వార్డు సభ్యులు ఈశ్వర్,బీఆర్ఎస్ నాయకులు తుప్పుడు నర్సింహ్మా,చెన్నగళ్ల సంజీవ, తుప్పుడు కిష్టయ్య,శ్రీరాంరెడ్డి,మేకగూడ ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,ఎర్రగారి రమేష్,పబ్బతి నర్సింగ్ రావు,ప్రశాంత్ రెడ్డి,సయ్యద్ ఖాజ, జాంగారి రాములు,తదితరులు పాల్గొన్నారు.



నూతన గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులను సన్మానించిన దార సురేష్

### ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసిన జిల్లా ఎక్సైజ్ అధికారి

**మెదక్ అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త:** 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన మెదక్ నియోజక వర్గ వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్, జిల్లా పోలీసు పరిశీలకులు సంతోష్‌కుమార్ తుకారాంలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిలు ఐడీవోసీ పక్కన ఉన్న కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్. జిల్లాలో ఉన్న వివిధ కార్యక్రమాలను మెదక్ నియోజకర్గ వ్యయ పరిశీలకునికి, పోలీస్ పరిశీలకుడు సంతోష్ కుమార్ తుకారం డీఐజీలకు ఎక్సైజ్ అధికారి వివరించారు. వైన్‌షాప్‌లు, రెస్టారెంట్, బార్‌ల కార్యకలా పాలు, సీసీ టీవీ కెమెరాల పని, వినియోగదారులకు ఐఎంఎల్/బీర్ పెద్ద మొత్తంలో అమ్మకాల తీరు, డిపోనుంచి వైన్‌షాపులు, బార్‌ల వరకు స్టాక్‌ల ఇష్యూ గురించి మద్యం ఉత్పత్తి/బ్లాటింగ్, సమస్యల గురించి, డిస్టిలరీ నుండి వివిధ డిపోలకు తరువాత ప్రతి సీసాపై అతికించి హాలోగ్రాఫిక్ ఎక్సైజ్ అడెసివ్ లేబుల్స్ గురించి వివరించబడింది. దీని క్యూఆర్ కోడ్/బార్ కోడ్, ఇది వెరిట్ యాప్‌తో సులభంగా స్కాన్ చేయవచ్చు. స్కాన్ చేసిన హీల్స్ తయారీ తేదీ, బ్యాక్ నెంబర్, మాఫ్యాక్చర్డ్ డిస్టిలరీ పేరు, ఎమ్మార్పీ రేటు, సీసీ పరిమాణం, టీఎస్‌బీసీఎల్ డిపో పేరు, విక్రేత పేరు అంటే వైన్ షాప్ పేరును చూపుతుంది. మద్యం చట్టబద్ధత కోసం వెరిట్ యాప్‌ను ఉపయోగించాలని కోరారు.

### వినియోగదారులకు పలు భాషాల్లో అందుబాలోకి రానుంది

శామిర్‌పేట నవంబరు10,ప్రభాతవార్త : గాడ్ ఆఫ్ మిస్చీఫ్‌తో మరపురాని ప్రయాణంలో వీక్షకులను తీసుకువెళ్లేందుకు ,మార్వెల్ స్టూడియోస్‌లోకి సరికొత్త సీజన్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ అందిస్తోంది.మొదటి సీజన్ భారీ విజయం సాధించిన తర్వాత ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్ కెవిన్ ఆర్ .రైట్ మరోసారి అభిమానుల ఇష్టపాత్రలోకిని మళ్లీ తెరపైకి తీసుకురాగా ఈ పాత్రను ప్రియమైన స్టార్ టామ్ హిడిల్‌స్టన్ పోషించారు.ఇది తెలుగుతో పాటు పలు భాషాల్లో అందుబాటులోకి తీసుకురానుంది.

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు


నందిగామలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తనయుడు రవీందర్ యాదవ్

**నందిగామ నవంబరు10,ప్రభాతవార్త :**
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో ముందుంచిన సిఎం కెసిఆర్ చేతిలో ఉంటేనే భద్రంగా ఉంటుందని భావించిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కడతారని జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తనయుడు ,కేశంపేట ఎంపిపి రవీందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....రెండు పర్యాయాలు ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాటి నుండి సిఎం కెసిఆర్,మంత్రుల,ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కళ్ల ముందుందని ,సంక్షేమ న రపతి గడపల్లో ఉందన్నారు.మాట ఇస్తే మడమ తిప్పని మన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటే మంత్రి కావడం ఖాయమని,షాద్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,బీఆర్ఎస్ నాయకులు వంకాయల రాంరెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి,జిల్లెల జనార్ధన్ రెడ్డి,తాండ్ర గోపాల్ రెడ్డి, ఆర్.రవీందర్ రెడ్డి,సి.కృష్ణా గౌడ్,టైలర్ కృష్ణ,నెరేళ్ల బాల్ రెడ్డి, తుప్పుడు కిష్టయ్య, జంగారి రాములు,ఎర్రగారి రమేష్,గుండుభావి శ్రీనివాస్ రెడ్డి, తుప్పుడు నర్సింలు,పలువురు బీఆర్ఎస్ శ్రేణులు,పాల్గొన్నారు.

## లింగరావుపల్లి గ్రామంలో ప్రచారం



**తలకొండపల్లి నవంబరు10,ప్రభాతవార్త :**
కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలుపు కోసం శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శంకర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ,సినియర్ నాయకుడు ఒరుగంటి వెంకట్ రెడ్డి,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదయ్య,నాయకులు శ్రీనివాస్ గౌడ్,వెంకటేశ్వర రెడ్డి,ఎలమంద రెడ్డి,యాదయ్య,ప్రతాప్ రెడ్డి,మహేష్,మల్లేష్, విజయ్,సత్యం,మధు,శ్రీశైలం,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి నవంబరు10,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన బంగరిగళ్ల ఈశ్వరమ్మ మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను ఉప సర్పంచ్ సోల్లు సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు.అదేవిధంగా మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 3వేల రూపాయలను జంగయ్య గౌడ్ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బేగరి రాములు,గంజీ శ్రీనివాసులు,కటికెల శేఖర్ యాదవ్,పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు చెన్నయ్య,యాదవ సంఘం అధ్యక్షుడు నిదురం యాదయ్య,గ్రామ యూత్ అధ్యక్షుడు అశోక్,శ్యాంసుందర్ రెడ్డి,కటికల మల్లేష్ యాదవ్,రాఘవచారి ,పాలాదిరామయ్య,సొల్లు మల్లయ్య,బంగరి గళ్ల ప్రవీణ్ కుమార్,పోచయ్య,ఆవుల గణేష్,ముసిలి వెంకటేష్,ఆవుల బాలకిష్టయ్య,బేగరి రామకృష్ణ,బైండ్ల కృష్ణ,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నామినేషన్ ర్యాలీకి తరలివెళ్లిన నాయకులు



**తలకొండపల్లి నవంబరు10,ప్రభాతవార్త :**
కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని దోకూరి ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## దేశ భద్రత కోసం బీజేపీ ఎంతో శ్రమిస్తుంది
### -ఎర్రవల్లి నాగరాజుచారి

**కొత్తూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :**
దేశ భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం ఎంతో శ్రమిస్తుందని బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవల్లి నాగరాజుచారి అన్నారు. గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున్న నిధులు మంజూరు చేశారన్నారు. కేంద్ర నిధులు వినియోగించుకుని తిరిగి బీజేపీని తిట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. త్వరలో జరిగే శాసన సభ ఎన్నికల్లో షాద్‌నగర్ బీజేపీ అభ్యర్థి అందె బాబయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన పోవాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ గెలవాలి, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం కావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు శేఖర్‌గౌడ్, సందీప్, అదిత్య, శ్రీశైలం, అప్ప విశ్వజిత్,శ్రీకాంత్,బాలకృష్ణ, ప్రమోద్ తదితరులు ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

# కాంగ్రెస్ ప్రభంజనం మొదలైంది : వీర్లపల్లి శంకర్

## - సోలీపూర్‌లో ఇంటింటి ప్రచారం

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**
బీఆర్ఎస్ పార్టీ అగడాలు అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పెనల వస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఫరూఖ్‌నగర్ మండలం సోలీపూర్ తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో మహిళలు బ్రహ్మరథం పట్టి ఆహ్వానిస్తున్నారు. ఆయనతో ఆ పార్టీ ముఖ్య నాయకులు దంగు శ్రీనివాస్‌యాదవ్, కొన దేవయ్య, పట్టణ అధ్యఓఉడు కొంకళ్ల చెన్నయ్య, బాలరాజ్‌గౌడ్, తదితరులు ప్రచారంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ... రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం రాజ్యమెలుతుందని, ఆ పార్టీని భూస్తాపితం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను పూర్తిగా భ్రస్టు పట్టించి నేడు బడుగుబలహీన వర్గాల ప్రజలను నానా ఇబ్బందుకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి మాట ఇస్తే ఆ హామీని తప్పక నేరవేర్చుతుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ విజయం వైపు దూసుకుపోతుందని ఆయన అన్నారు. వచ్చే 20 రోజులు ఎంతో కీలమని ప్రజలు అధికార పార్టీ మాయ మాటలకు లొంగితే మళ్లీ 5 ఏళ్లు మనం ఆగమైపోతామని ఆయన సూచించారు. ఒక్కసారి నన్ను నమ్మి ఓటు వేయండి మీకు 5ఏళ్లు సేవ చేస్తానని ఆయన కోరారు. ఈ ప్రచారంలో ఫరూఖ్‌నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారం సుదర్శన్, నాయకులు శ్రీనునాయక్, అందెమోహాన్, మన్నె రవి, పులిమామిడి రాజేష్‌గౌడ్, సోలీపూర్ అనీల్‌కుమార్, నీరటి వాసు, మంగ మధు, అనిల్, ఖదీర్, సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సోలీపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన జడ్పీటిసి

**కడ్తాల్,నవంబరు 10 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సర్పంచ్ తులసిరామ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మండల నాయకులతో కలిసి మైసిగండి పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ పురవీధుల్లో ప్రచారం నిర్వహించి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదని ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం కెసిఆర్ మళ్లీ తిరిగి సీఎం కావాలని కోరుకుంటున్నారని అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో దొంగలు దొంగలు ఊర్లు పంచుకుంటున్నట్లుగా ప్రతిపక్షాలు తీరును కనబరుస్తూ ఉన్నాయి. కొందరు డబ్బుల సంచులతో వచ్చినా కల్వకుర్తి ప్రజలను మోసం చేయలేరని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, సర్పంచ్‌లు తులసి రామ్‌నాయక్, లక్ష్మినరసింహారెడ్డి, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, నరసింహ, మాజీ ఎంపిటిసి సక్రినాయక్‌లు, గంప శ్రీను, హర్యానాయక్, అమ్రునాయక్, ప్రవీణ్, ఆర్‌కె శంకర్, బిక్కు చందులాల్, గోపాల్, రాజు, శ్రీను, రమేష్, శ్రీను, గోపి, శివ, లక్ష్మియాదగిరి, శంకర్, గ్రామకమిటి అధ్యక్షుడు రవి, వార్డు సభ్యులు రాజేష్ గౌడ్, సత్య నాయకులు పాల్గొన్నారు.


బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

# బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి అశోక్‌రెడ్డి


మజీద్‌పూర్ ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి, మరి కొందరు నాయకులు కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త**
మజీద్‌పూర్ ఎంపిటిసి సభ్యుడు,శామీర్‌పేట మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎస్.అశోక్‌రెడ్డి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో ఆయనతో పాటు మరి కొందరు నాయకులు కూడ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండలం నుంచి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి నివాసంకు వెళ్లి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగ ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డితో పాటు మజీద్‌పూర్‌కు చెందిన 3వ వార్డు సభ్యులు ఎన్.బాబుముదిరాజ్, 5వ వార్డుసభ్యులు వి.ఉషారాణి మహేశ్, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు ఎ.వినోద్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.ఉపేందర్‌గౌడ్, జి.మహేశ్ ముదిరాజ్‌లు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో గుర్తింపు కరువు అయిందని, వివక్షత కొనసాగుతుందని, విభజించు పాలించు విధానం కొనసాగుతుందని, మజీద్‌పూర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించినా కనీసం ఎంపిటిసిగా తనకు సమాచారం ఇవ్వలేదని ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి తెలిపారు. దీనికి నిరసనగా బిఆర్ఎస్‌లో కొనసాగినా గుర్తింపు లేదని, సమాచారం ఇవ్వరని పార్టీలో గ్రూపు రాజకీయాలు కొనసాగిస్తున్నారని దీనికి నిరసనగానే బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని అన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటానికి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని ఎంపిటిసి అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ సెల్ కోఆర్డినేటర్,మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఎం.మహేందర్‌యాదవ్, బిక్షపతి, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటం కృష్ణారెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, మండల మహిళా నాయకురాలు నర్మదా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :**
ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి అభివృద్ధి పథంలో నడిపించే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కొత్తూర్ మాజీ సర్పంచ్ జాండగూడెం సుదర ్శన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్‌లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వారు పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. 9ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు తెలియపరిచారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో చిల్కమరి నరసింహ, రాజు, ముక్తార్, సంగయ్య, తేజ,సత్యనారాయణచారి, సత్యనారాయణగౌడ్, వీరమోని శివకుమార్, ఇస్తారి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే తండాలు అభివృద్ధి


తాండా వాసులతో మాట్లాడుతున్న మిట్టు నాయక్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 10,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే తండాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆ పార్టీ సినియర్ నాయకుడు మిట్టు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ధర్మ్యతాండ, వాచ్యుతాండ తదితర తాండాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే తాండలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తాండాలపై ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజురు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోత్యానాయక్, హన్యనాయక్, శంకర్ నాయక్, రవినాయక్, కిషన్‌నాయక్, రాజు నాయక్, అనిల్‌నాయక్, గోపాల్‌నాయక్, కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ నామినేషన్‌కు తరలిన నాయకులు


చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసేందుకు తరలిన కాంగ్రెస్ నేతలు

**మొయినాబాద్, నవంబర్ 10 ప్రభాతవార్త:**
చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నామినేషన్ ర్యాలీకి స్వచ్ఛందంగా వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ నిరంకుశ పాలనలో తెలంగాణ ఆగమై పోయిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి వెళ్లినా టిఆర్ఎస్ పాలనను ఎండగడుతున్నారని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కంకణం కట్టుకుని ఉన్నారని అన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు...

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని నాగులపల్లి రోడ్డులో గల ఎస్ఎల్‌బీ స్టేడియంలో శనివారం శ్రీ నారాయణ స్కూల్ బ్రాంచ్‌లు అయిన నారాయణపేట - షాద్‌నగర్‌ల మధ్య క్రీడా పోటీలు నిర్వహించనున్నామని షాద్‌నగర్ శ్రీ నారాయణ స్కూల్ నిర్వాహకులు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల మధ్య క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల వారి మధ్య పోటీ తత్వం పెరుగుతుందని, శరీరకంగా, మానసికంగా ధృడంగా అవుతారని అన్నారు. రెండు బ్రాంచ్‌లైన నారాయణపేట, షాద్‌నగర్‌ల మధ్య క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారమ్స్ తదితర క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని, అదేవిధంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతలు అందజేసి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలకు విద్యార్థుల తల్లిదండ్రులు, సహ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాలు హాజరై క్రీడాకారుల్లో ఉత్సహం నింపగలరని వారు కోరారు.


కబడ్డీ అడుతున్న విద్యార్థినీలు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన భూనిర్వాసితులు నర్సింలు

**షాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త :**
చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేవెళ్ల అసెంబ్లీకి నామినేషన్ వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు, ఎమ్మెల్యే అభ్యర్థి బైండ్ల నర్సింలు, సభ్యులు జంగయ్య, బాలయ్య, దయాకర్, యూసుప్,భాగ్యమ్మ, జరినబేగం,శంకర్, పుష్పమ్మ తదితరులు ఉన్నారు.


నామినేషన్ వేయడానికి ర్యాలీగా వస్తున్న భూనిర్వాసితులు

## దాడులను ఖండించిన కాంగ్రెస్ నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**యాచారం నవంబరు10,ప్రభాతవార్త :**
పోలీసుల వైఫల్యం వల్లే ఈ దాడులు జరిగాయని ఇద్దరికి ఒకే సమయంలో ఎలా అనుమతులు ఇస్తారని రాజకీయంలో గెలుపొటములు సహజమని తుది తీర్పు ప్రజలు నిర్ణయిస్తారని కాని ఇలాంటి దాడులకు పాల్పడ్డడం దారుణమని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.శుక్రవారం కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీకి వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేక భయపడి బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడ్డరని మంచిరెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే పార్టీ కార్యకర్తలు మాపై తిరగబడ్డారని అన్నారు.ఇలాంటి గోడవలకు మేము భయపడేది లేదని మీరు చేసే అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే మీకు బుద్ధి చెపుతారన్నారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నర్సింహ,క్యాంపైన్ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గజ్జి రామకృష్ణ యాదవ్,సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి,మహిళ నాయకురాలు అమృత సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల భాస్కర్, శ్రీనివాస్ నాయక్,అక్బర్,రాంనాథ్ రెడ్డి,గడల మల్లేష్,సుదీర్ రెడ్డి,కోరే జగదీష్,బొజ్జ వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాచారంలో ఘనంగా బీఆర్ఎస్ ప్రచారం


నందివనపర్తిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**యాచారం నవంబరు10,ప్రభాతవార్త :** యాచారం మండలంలోని నందివనపర్తి,చౌదర్‌పల్లి,దర్మన్నగూడ,చింతుల్ల,అయ్యగారిగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు.గ్రామంలో రోడ్ షో ద్వారా పర్యటించి గ్రామాల చౌరస్తాలో బహిరంగ సభలు నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు..వనపర్తిలో గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్ వైభవంగా ర్యాలీలో తన యొక్క బలగాన్ని బలాన్ని నిరూపించుకున్నారు.చౌదర్‌పల్లి గ్రామంలో సర్పంచ్ నాయి నరసింహా రెడ్డి గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ద్వారా అభివృద్ధి నిధులు సమకూర్చిన వాటిన్నిటిని విరిస్తూ గ్రామంలో ప్రసంగించారు. ధర్మానగూడలో చినతుల్ల గ్రామంలో సర్పంచ్ వారి వార్డు సభ్యులతో కలిసి భారీ ఎత్తున పాదయాత్రగా వెళ్లి ప్రజలకు సంక్షేపథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విన్నపించారు.ఈ కార్యక్రమంలో చింతుల్లా సర్పంచ్ సామర్థ సబిత,బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్,పాశ్చ భాష,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ,వార్డు సభ్యులు,పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ


చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న జనతా యూత్ సభ్యులు

**నందిగామ నవంబరు 10,ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన సాయి చరణ్ యాదవ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జనతా యూత్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ 1వ కేంద్రంలో మరియు అంగన్‌వాడీ 2వ కేంద్రంలో చిన్నారులకు నోటు పుస్తకాలు ,పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అగ్గి ప్రవీణ్ గౌడ్,బుర్రి సురేందర్ రెడ్డి,అగ్గి హరీష్ గౌడ్,అభిలాష్ రెడ్డి,గొల్ల ప్రవీణ్ యాదవ్,సాయికుమార్,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంగన్‌వాడీ టీచర్‌లు కమల ,సుజాత,తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం
### -సుదర్శన్ రెడ్డి ,శ్రీనివాస్ నాయక్

**యాచారం నవంబరు10,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ యాచారం గ్రామ 10వ వార్డు సభ్యుడు బోయిని వెంకటేష్ యాదవ్‌ను యాచారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల భాస్కర్ ,సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్ పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.భవిష్యత్తులో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రానుందని అన్నారు.

## షాద్‌నగర్ ప్రజల దైర్యం బీఆర్ఎస్ ప్రభుత్వం
### -కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్

**కొత్తూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :**
కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మాదారం నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక దేవేందర్‌యాదవ్ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిసు ్తందని ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ సోమ్లానాయక్, అనితాశ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక లక్ష్మయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ బీసీసెల్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మున్సిపాలిటీ ఎస్సీసెల్ అధ్యక్షుడు జంగగళ్ల శివకుమార్, రాజుయాదవ్, బ్యాగరి రాజు, శ్రీనుచారి, వీరమోని శ్రీనుముదిరాజ్, జనార్దన్‌రెడ్డి, తుప్పర నరసింహులు, ఎరుకలి విష్ణుమూర్తి,బాల్‌రాజు, కరాటే నరసింహా, తుప్పర కృష్ణ, సిటీ కేబుల్ వెంకటేష్, రాజు, బండి శ్రావణ్, మేకల రాఘవేందర్‌యాదవ్, జంగాగళ్ల ప్రవీణ్, శివరాజ్, బండి కృష్ణ, శ్రీశైలం,యాసిన్,కృష్ణ,మహేందర్,బాలు,సాయి,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రజలు సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త :**
శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి విజిల్‌ను యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి అన్నారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురిచేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమీషన్ ప్రజల చేతిలో సి విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మోబైల్ ఉన్న ఎవరైనా సరే సి విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆప్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్‌చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని వెల్లడించారు. ఎన్నిలకు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందే కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సి విజిల్ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు దివ్యాంగుల కొరకై సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేయడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వీరాపూర్ యువకులు



**చౌడపూర్ నవంబరు10,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు,యువకులు,డిసిసి అధ్యక్షుడు ,పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ,వీరాపూర్,పందివనంపల్లి గ్రామాలను అభివృద్ధి చేస్తానని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృష్ణ చేయాలని అన్నారు.టిడిపి నుంచి కొవ్వూరి రవీందర్ రెడ్డి, నిరంజన్,ఏజన్,రాహుల్,చెన్నయ్య,శ్రీకాంత్,కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంత రెడ్డి, దామోదర్ రెడ్డి,మాదవరెడ్డి,మధుసూదన్ రెడ్డి,భూపతిరెడ్డి, రాంరెడ్డి,సత్యం నారాయణ,కేశవులు,శ్రీను, భిక్షపతి, అంజయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**-బీఆర్ఎస్‌లో చేరిన చౌడపూర్ మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య**



**చౌడపూర్ నవంబరు10,ప్రభాతవార్త :**
పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో చౌడపూర్ మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య,పలువురు టిడిపి కార్యకర్తలను బీఆర్ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిగి నియోజకవర్గంలోని గ్రామాలకు,అన్ని రంగాలలో అభివృద్ధి పరిచామని,అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించామని మరొక్కసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మాసయ్య మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేస్ రెడ్డి గెలుపు కోసం అంకితభావంతో పని చేస్తామని ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు.టిడిపి నుంచి బుచ్చయ్య,యాదయ్య,శేఖర్,రామస్వామి,రవి,పలువరు కార్యకర్తలు బీఆర్ఎస్ చేరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,జడ్పిటిసి రాందాస్,నాగరాజు, పాల నర్సింలు,రాజశేకర్,వెంకట్,మండల నాయకులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముఖ్యనాయకులు



**బషీరాబాద్ నవంబరు10,ప్రభాతవార్త :**
బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు ముఖ్య నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.తాండూరు సమీపంలోని ఎస్‌విఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బషీరాబాద్ ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారికి కండువాలు వేసే పార్టీలోకి స్వాగతించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెదల పార్టీ అని ,అన్ని వర్గాలా వారికి సమన్యాయం జరుగుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,తదితరులు ఉన్నారు.

## కేంద్రానివి నిధులు..గొప్పలు రాష్ట్రానివి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 10,(ప్రభాతవార్త):** కేంద్రం ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని బీజెపి షాద్‌నగర్ అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం, చేగిరెడ్డి ఘనాపూర్, జాకారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అందె బాబయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పనులకు కేంద్రం నుంచి విడుదల అయిన నిధులేనని ఆయన పెర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడ ఖర్చు చేయలేదని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికలలో బీజెపి పారీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, మనోహర్‌రెడ్డి, యాదయ్య, బీమయ్య, లింగం, శ్రీనివాస్,పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అందె బాబయ్య

# హస్తానికి బ్రహ్మారథం .!

**- కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఆపలేరు.!**
**- ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి**
**- తాండూరులో అట్టహాసంగా కాంగ్రెస్ నామినేషన్ ర్యాలీ**



ర్యాలీతో నామినేషన్ వేసేందకు వస్తున్న మనోహార్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 10, ప్రభాతవార్త :**
తాండూరు నియోజకవర్గ ప్రజలు హస్తానికి బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. తాండూరులో ఎమ్మెల్యే అభ్యర్థి మనోహార్‌రెడ్డి నామినేషన్ ర్యాలీ శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పట్లోళ్ల నర్సింలు, బాల్‌రెడ్డి, అబ్దుల్ రావూఫ్, మసూద్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీగా ప్రత్యేక వాహనంపై ప్రజలకుఅ భివాదం చేస్తూ శాంతుమహాల్ చౌరస్తా, భద్రేశ్వర్ చౌక్, గాంధీచౌక్, మర్రిచెట్టు కూడలి మీదుగా విజయవిద్యాలయ స్కూల్ వరకు నిర్వహించారు. ర్యాలీలో కళాకారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం పార్టీ నాయకులు, అభిమానుల కేరింతల మద్య ఆర్డీఓ కార్యలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.. తాండూరు నియోజకరవ్గంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అరాచకాలతో ప్రజలు విసుగెత్తిపోయారని తెలిపారు. ప్రజలంతా ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. తాండూరు ప్రజల అభిమానం చూస్తే ఖచ్చితంగా భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తారినే నమ్మకం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న బిజెపి బైక్ ర్యాలీ

**- వేల సంఖ్యలో తరలివచ్చిన కమలనాథులు**
**-బలప్రదర్శనతో బీజేపీలో నూతనోత్సాహం**

**ఆమనగల్లు, నవంబర్10, ప్రభాతవార్త:**
కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు బీజేపీ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాషాయజెండాలు రెపరెపలాడాయి. తమ అభ్యర్థి ఆచారికి మద్దతుగా బైక్ ర్యాలీతో తరలిరావడంతో కడ్తాల, ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తి పట్టణాలలోని జాతీయ రహదారులు జనసంద్రంతో నిండిపోయింది. ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి ర్యాలీ ప్రారంభించగా పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా బైక్ ర్యాలీ కొనసాగించి కల్వకుర్తి నియోజకవర్గానికి చేరుకుంది. అభ్యర్థి తల్లోజు ఆచారి రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేయగా, ర్యాలీ ముందుకు సాగింది. ప్రతి బూత్ నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తల, అభిమానులతో బీజేపీలో నూతనోత్సాహం కనిపించింది. ఎక్కడ చూసిన పార్టీ జెండాల బైక్‌లు దర్శనమిచ్చి సందడి చేశాయి. కడ్తాల మండలం నుండి వచ్చిన బైక్‌లతో ఆమనగల్లు బీజేపీ కార్యాలయం వద్ద క్రిక్కరిసిపోయింది. వీటికి ఆమనగల్లు మండలం నుండి వచ్చిన బైక్‌లు తోడుకావడంతో ఆప్రాంతమంతా జనసంద్రంగా మారిపోయింది. భారత్‌మాతాకీ జై అంటూ బీజేపీ పార్టీకీ, అభ్యర్థీ ఆచారీకి కార్యకర్తలు, అభిమానుల అనుకూల నినాదాలతో మారుమ్రోగిపోయింది. కాగా బీజేపీ చేపట్టిన బైక్‌ర్యాలీ ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఎవ్వరి నోట విన్నా బీజేపీ రోడ్ షో, బైక్ ర్యాలీ గురించి చర్చించుకున్నారు.



బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న అభ్యర్థి తల్లోజు ఆచారి

# తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**-కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రెండు కుటుంబ పాలన పార్టీలే..**
**-దేశం అభివృద్ధి చేందాలంటే బిజెపిని గెలిపించాలి**
**-చేవెళ్ల ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి బిఎల్ శర్మ**
**-చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం పిలుపు**



చేవెళ్లలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం

**చేవెళ్ల, నవంబర్ 10, ప్రభాతవార్త**
తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు రెండు పార్టీలు కుటుంబ పాలన సాగిస్తు దోచుకుంటున్నాయని చేవెళ్ల బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం అన్నారు.శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం నామినేషన్ ప్రదర్శన నిర్వహించారు.పెద్ద ఎత్తున జనం తరలి వచ్చి రత్నంకు మద్దతు పలికారు.చేవెళ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు.షాబాద్ చౌరస్తా నుండి చేవెళ్ళ అర్డిఓ కార్యాలయం వరకు సుమారు 15 వెయిల మందితో ర్యాలీగా వెళ్ళి కేంద్ర మంత్రి బిఎల్ శర్మతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, తోమ్మిదిన్నర సంవత్సరాలు ఎం చేశారని, అభివృద్దికి అమడ దూరంలో తెలంగాణ ఉందన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకంలేదని ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని ప్రజలు బిజెపి ప్రభుత్వం రావాలని కోరుతున్నారన్నారు. ప్రజల అందదండలతో బిజెపి చేవెళ్లలో విజయం సాధించడం జరుగుతుందన్నారు. బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, 9 ఎళ్ల టిఆర్ఎస్ పాలనలో చేవెళ్ళ ఎం అభివృద్ది జరిగిందన్నారు. పాలకుల వైఫల్యం మూలంగానే ఏలాంటి డ్రైనెజీ వ్యవస్థ ఏర్పాటు కాలేదన్నారు. అబద్దపు హమిలతో ప్రజలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీకి బుద్ది చేప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా బిజెపి పార్టీ నిలుస్తుందన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంను అభివృద్ది చేస్తామన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్దులు ఇద్దరు బేదిరింపులకు పాల్పడుతారన్నారు. నియోజవర్గంలోని సామాన్య ప్రజలను దోచుకుతిన్నారన్నారు. మహిళలు, యువకులు అలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో ఎం చేశారని మళ్లీ ఓట్లు అడుగేందుకు వస్తున్నారంటూ నిలదీయాలన్నారు.

# ఎమ్మెల్యేగా గెలుస్తాను అని తెలిసే నాపై కుట్రలు

**- పాలమూరు ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**
**- కొందరు ఈర్ష్యా ద్వేషాలతోనే నాకు బీజేపీ టికెట్ రాలేదు**
**- స్వతంత్ర్య అభ్యర్థిగా ప్రజల్లోకి వెళుతున్నా**

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్‌లో బీజేపీ పార్టీని మామూలు స్థాయి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకునే స్థాయి వరకు పార్టీని తీసుకువచ్చానని, చివరగా సర్వేలు సహితం బీజేపీ పార్టీ అభ్యర్థిగా తనకు సీటు ఇస్తే గెలుస్తాడు అని తెలిసిన తరువాతనే కొంత మంది నాయకులు ఈర్ష్యా ద్వేషాలతో బీజేపీ పార్టీ టికెట్ రాకుండా చేశారని పాలమూరు ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ పార్టీ అభివృద్ధికి గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎంతో చేశానని అయిన పార్టీ తన సేవలను గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరుపున, ట్రస్టు ద్వార ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఆయన వివరించారు. కేవలం కొంత మంది నాయకులు ఈర్ష్యా ద్వేషాలతో తనకు ఎమ్మెల్యే టికెట్ రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. అదే విధంగా బీజేపీ పార్టీ టికెట్ కేటాయింపు విషయంలో ఎన్నాడు పార్టీ పెద్దలు తనతో సంప్రదించలేదని, అందెబాబయ్యకు టికెట్ కేటాయించిన తరువాత పార్టీ అధ్యక్షుడు సహితం షాద్‌నగర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు నా వెంట వచ్చిన నాయకులను సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కాని, రాష్ట్ర నాయకులు కానీ ఇప్పటి వరకు తనను సంప్రదించలేదని స్పష్టం చేశారు.

**స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

నమ్ముకున్న పార్టీ నన్ను పట్టించుకోకపోయిన నా అభిమానులు, కార్యకర్తలు ప్రజలు, నా కుటుంబ సభ్యులు కష్ట కాలంలో సహితం నా వెంటే ఉన్నారని, వారి అభిష్టాం మేరకే నేను స్వాతంత్ర్య అభ్యర్థిగా సింహం గుర్తుపై పోటీ చేస్తున్నానని ఆయన మీడియాకు వివరించారు. ఎమ్మెల్యేగా గెలుపొందితే నా సొంతంగా 12 పథకాలను 5 ఏళ్ల పాటు ప్రజలకు నిరంతరయంగా అందజేయడానికి ప్రణాళికలు రూపొందించానని ఆయన తెలిపారు. ఒకవేళ నేను ఏ ఒక్క హామీని నెరవేర్చకపోయిన ఇక జీవితంలో మళ్లీ ఎన్నికల్లో నిలబడనని అన్నారు.

**భారీ బహిరంగ సభ :** శుక్రవారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలీ బారీ జనసమీకరణతో ర్యాలీలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని శ్రీ సాయిబాలాజీ వెంచర్ ముందు ఖాళీ స్థలంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండలాలల నుంచి భారీగా మహిళలు, యువకులు తదితరులు తరలివచ్చారు.

## బిజెపితోనే సుస్థిర పాలన



ర్యాలీగా బయలుదేరుతున్న బీజేపీ నాయకులు

**షాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త :**
తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, బీజేపీతోనే సుస్థిర పాలన సాగుతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం భార్య ప్రమీల అన్నారు. శుక్రవారం చేవెళ్లలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం నామినేషన్ సందర్భంగా షాబాద్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణలో సుస్థిర పాలన ఒక బీజేపీ డబుల ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమవుతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ, నాయకులు రవీందర్‌రెడ్డి, రాము, నారాయణ, రవిగౌడ్, మహేష్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 10,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు హాఫీజ్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు రాములు, గోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వనంపల్లి నాయకులు

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**
**-ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక**



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,నవంబర్10,ప్రభాతవార్త ః**
సంక్షమపథకాల అమలులలో తెలంగాణ నెంబర్‌వన్ అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందినవిజయ్‌కుమార్ గౌడ్,దుద్యాల్ మండలం నాస్కన్‌పల్లి గ్రామానికి చెందిన 45మంది కార్యకర్తలకు కొడంగల్‌లోని పార్టీ కార్యలయంలో ఎమ్మెల్యే కండువకప్పి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సబండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రధానలక్ష్యం,సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపిస్తాయని అయన అన్నారు.ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రెస్‌పార్టీ నమ్మి మోసపోవద్దని కారు గుర్తుకు ఓటువేసి కొడంగల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రంలోని అన్నిజిల్లాలతోపాటు వికారాబాద్ జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేసినందుకుగాను పార్టీలో చేరుతున్నట్లు విజయ్ కుమార్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్రావణ్‌గౌడ్,పార్టీ మండల యూత్ అధ్యక్షులు మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**-యువజన విభాగం అధ్యక్షుడు బలవంత్**



తొరుమామిడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**బంట్వారం,నవంబరు 10,(ప్రభాతవార్త) :**
బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ అభివృది సాధ్యమవుతుందని, ఆ పార్టి యువజన విభాగం అధ్యక్షుడు బలవంత్ అలీయస్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిదిలోని తొరుమామిడి గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, మెతుకు ఆనంద్‌ను గెలిపిద్దామని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సాదరణ ఎన్నికల మెఫేస్టోలో అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు. ఇప్పటివరకు కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, శాదిముభారఖ్, రైతు బందు లాంటి పథకాలను తెచ్చి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అదే తరహాలో ఇప్పుడు సైహితం రైతు బందు మొత్తాన్ని పెంచడం, ఆసరా ఫించన్‌లను పెంచడం, సన్న బియ్యం రేషన్, ఇలా అనేక సంక్షేమ పథకాలను తెస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మనమంత కారు గుర్తుకు ఓటు వేసి మెతుకు ఆనంద్‌ను గెలిపించు కుందామన్నారు.కార్యాక్రమంలో బల్వంత్‌రెడ్డి, మబ్బు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో మార్పు మొదలైంది

**-రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసింది : మాజీ ఎంపిపి**



బండోనిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ నవంబరు10,ప్రభాతవార్త :**
ప్రజల్లో మార్పు మొదలైందని,రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజుల దగ్గర పడ్డాయని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ అన్నారు.శుక్రవారం నందిగామ మండలం బండోనిగూడ,బుగ్గోని గూడ ,చేగూరు, వెంకమ్మగూడలో గడ గడపకు గ్యారంటీ పథకాలు తీసికెళ్లీ వారికి అర్థమయ్యేల వివరించారు.తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులు,కుటుంబ సభ్యులకు పదవులు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని దోరల గడీల్లో బంధీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఉబిలో మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌కు ఓటేస్తే మరో ఐదేళ్ల కారు చీకట్లో నలిగిపోతారని ,కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటెస్తే ఆరు గ్యారంటీ పథకాలతో జీవితాలు వెలుగుతాయన్నారు.ఈ ప్రచారంలో చెగూరు మాజీ సర్పంచ్ గురురాజ రావు, కాంగ్రెస్ నేతలు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం,మల్లాపూర్ యాదయ్య, బుగ్గ శ్రావణ్,పాండు,ఆవుల శివ,పబ్బె శ్రీశైలం,లెంకపోతుల రవి,గుండాల వేణు, సాలయ్య,కావలి మధు,తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురడం ఖాయం



చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం నామినేషన్‌కు తరలివెళ్లిన బిజెపి నేతలు

**శంకర్‌పల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:**
చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని శంకర్‌పల్లి మండలం మాజీ ఎంపిపి బీర్ల నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం నామినేషన్ వేస్తున్న సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల నుంచి బిజెపి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం కుటుంబ పాలనలో దోచుకున్న ఎమ్మెల్యే యాదయ్యను గద్దె దించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్వాడ వార్డు సభ్యులు శివరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల కార్యాలయాన్ని శుక్రవారం ఎన్నికల జనరల్ పరిశీలకురాలు శిల్ప శర్మ పరిశీలించి చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల పరిశీలకురాలు శిల్ప శర్మకు చేవెళ్ల ఆసేంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్ స్వాగతం తెలిపారు.(చేవెళ్ల - ప్రభాతవార్త)